# మొక్క నాటితేనే..

# మానవ మనుగడ

## ఖమ్మం ఖథోలిక పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సగిలి ప్రకాష్



వనం నాగయ్య, కెరటం న్యూస్

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్య త అని, మొక్క లు నాటి తేనే మానవ మనుగడ సాధ్యమ వుతుందని ఖమ్మం కథోలిక పిఠాధిపతులు (బిషప్) శ్రీశ్రీశ్రీ సగిలి ప్రకాష్ తండ్రి గారు పిలుపునిచ్చారు. స్థానిక బిషప్ హౌజ్‌లోని బాలజ్యోతి రెమిడియల్ స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెమిడియల్ పాఠశాల ప్రిన్సిపాల్ జేన్‌మరియ, విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ఆయన స్వయం గా మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి బిషప్ సగిలి ప్రకాష్ తండ్రిగారు మాట్లాడుతూ.. ప్రస్తు త రోజుల్లో గ్లోబల్ వార్మింగ్, కాలుష్యం పెరిగిపోతుండటం వల్ల ప్రకృతి సమతుల్య త దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే తరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాలంటే ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కనైనా నాటి, దాన్ని



సంరక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కేవలం మొక్కలు నాటడమే కాకుండా, అవి వృక్షాలుగా మారేంత వరకు బాధ్యతగా చూసుకోవాలని విద్యార్థులకు హితవు పలికారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణంపై ప్రేమను, సామాజిక స్పృహను పెంపొందించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పర్యావరణాన్ని కాపాడతామని అందరూ ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటి వాటిని సంరక్షించా లన్నారు. మనం నాటే మొక్క వృక్షంగా మారి స్వచ్ఛమైన ఆక్సిజన్‌తో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదం చేస్తుందన్నారు. అలాగే ప్రతిఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని, ప్లాస్టిక్ కారణంగా పచ్చదనానికి ముప్పు వాటిల్లే అవకాశం ఉంటుందని ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై ప్లాస్టిక్ రహిత సమాజం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జేన్‌మరియ, ఖమ్మం డయాసిస్ ట్రెజరర్ రెవ.ఫా. ఐజాక్ సూరెపల్లి, ఫాదర్ తుడుం విజయ్, ఫాదర్ వినయ్, సిస్టర్స్, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటారు.

